సేవాలాల్ బోధనలు ఆచరించాలి

- సేవాలాల్ నడిచిన మార్గం నేటి సమాజానికి ఆదర్శనీయం
- గిరిజనుల ఆరాధ్యదైవం జయంతి వేడుకలో ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఇందిరాపార్కు చౌరస్తాలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఫిబ్రవరి15: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని, సంత్ సేవాలాల్ నడిచిన మార్గం నేటి సమాజానికి ఆదర్శనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు గురువారం ఇందిరాపార్కు చౌరస్తాలో గిరిజన నాయకుడు రాథోడ్ రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు ఎంతో ఉన్నతమైనవన్నారు. జీవహింసకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో మూడు మూఢనమ్మకాలు వదిలిపెట్టాలని సంత్ సేవాలాల్ సూచించారని, సన్మార్గంలో నడవాలని ఆయన బోధనలు చేశారని గుర్తుచేశారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను యువత అర్థం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయిలోకి రావడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు జి.వెంకటేశ్, కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ గౌడ్, గిరిజన నాయకులు శంకర్ నాయక్, శేఖర్, సురేశ్, రాజు, మోహన్, గణేశ్, ప్రభాకర్ సంతోశ్, శ్రీను తదితర పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబర్‌పేటలో..

అంబర్‌పేట నియోజకవర్గం బంజారా సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతిని ఘనంగా నిర్వహించారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ భరత్‌నగర్ నుంచి చేపట్టిన ర్యాలీలో బంజారా సంఘం నాయకుడు, పీసీసీ ఎస్టీ సెల్ సెక్రటరీ వీరయ్యానాయక్, సంఘం నాయకులు భూక్యా రాంజీ, పూల్‌సింగ్, మహేశ్, అంజయ్య, ధరావత్ సోమ్లా, సంతోశ్, నెహ్రూనాయక్, మంగు, సెట్రామ్, అజ్మీరా రమేశ్, ధరావత్ గోల్యా, బాలు తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో...

గిరిజనుల అభివృద్ధి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయని సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కృష్ణాగౌడ్, శ్యామ్‌రాజ్, క్రాంతి, శ్రీధర్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్‌లో...

గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో 285వ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మహాభోగ్ భండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఐఆర్ఎస్ తావుర్య, డీఎస్‌పీ డిప్యూటీ డైరెక్టర్ ఎ రాజు నాయక్, హెచ్‌పీసీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మంగీలాల్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి హోమానికి ప్రత్యేక పూజలతో పాటు మహ భోగ్ భండార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, హాస్టల్స్ వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, ఇన్‌చార్జి హెడ్స్, కోఆర్డినేటర్‌లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్దెత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన శక్తి నాయ కుడు శరత్ అతని బృందం పాల్గొని విజయవంతం చేశారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అతిథులను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే.లక్ష్మణ్ నాయక్

విద్యానగర్ ఎస్‌విఎస్ డిగ్రీ కాలేజ్‌లో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్‌కు జయంతి సభలో పాల్గొని నివాళులర్పించిన చంచల్‌గూడ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, అధ్యాపకులు

చిక్కడపల్లిలో...

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు అందరూ ఆచారించాలని, ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని పలువురు వక్తలు అన్నారు. 'బంజారా విద్యార్థి ఐక్యవేదిక' ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లిలోని నగర గ్రంథాలయంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోములు నాయక్, నగర గ్రంథాలయం కార్యదర్శి పి.పద్మజ, బంజారా రాష్ట్ర నాయకుడు రాజ్‌కుమార్ జాదవ్, విన్నర్స్ పబ్లికేషన్ అధినేత ప్రసన్న హరికృష్ణ, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, బాలలక్ష్మి, రఘు, దీపాక్ తదితరులు హాజరై సంత్ సేవాలాల్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధిలు ప్రసాద్ నాయ్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, రమేశ్ నాయక్, సంజీవ్ రాథోడ్, రామకృష్ణనాయక్, భాస్కర్ నాయక్. వైష్ణవి రాథోడ్, సుజాత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కేతావత్ సోములు నాయక్ తదితరులు

ట్రాన్స్ జెండర్స్‌కు నిత్యవసరాల పంపిణీ

ట్రాన్స్ జెండర్స్‌లకు ఆర్థిక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. టీపీఎస్‌కే ఆధ్వర్యంలో గురువారం సుందయ్య విజ్ఞానకేంద్రంలో సిబ్బా, గరిమ సంస్థల సహకారంతో 300 మందికి ట్రాన్స్ జెండర్స్‌కు నిత్యవసరాల పంపిణీ చేవారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ రచన ముద్రబోయిన, టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్, కోంటవీటి సత్యవతి, ముకుంద, మాల పాల్గొన్నారు. **– చిక్కడపల్లి, ఫిబ్రవరి 15**

సత్ప్రవర్తనతోనే జీవితంలో మంచి గుర్తింపు

విద్యార్థులను డిగ్రీ పట్టాలను పంపిణీ చేసిన హెచ్‌ఏఐఎస్ వైస్ చైర్మన్ వై.బాలశౌరి, ప్రిన్సిపాల్

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 15: ఉన్నతవిద్యలను అభ్యసించడంతోపాటుతో సత్ప్రవర్తనతో జీవితంలో రాణించి ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని హెచ్ఏఇఎస్ వైస్ చైర్మన్ వై.బాలశౌరి విద్యార్థులకు సూచించారు. బషీర్‌బాగ్‌లోని సెయింట్ జోసెఫ్ పీజీడీఎం కళాశాల మొదటి స్నాతకోత్సవం కళాశాల ఆవరణలో గురువారం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా పీజీడీఎం పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను బాల శౌరి పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ విలువలను, మూల సూత్రాలను మరువవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంథోనీ, కరస్పాండెంట్ కె.మర్రెడ్డి, ప్రొఫెసర్ ఆర్.అనిత, హెచ్‌ఓడి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, అదనపు హెచ్‌వోడి పి. గణేశ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మెహిదీపట్నం, ఫిబ్రవరి 15: శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ సి.ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మెహిదీపట్నంలోని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో డీసీపీగా ఉదయ్‌కుమార్ రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న బాలస్వామి బదిలీపై వెళ్లడంతో ఉదయ్‌కుమార్ రెడ్డి నియమితులయ్యారు.

ఉదయ్‌కుమార్ రెడ్డి (డీసీపీ)

'తెలంగాణ గోల్డ్ మెన్' కుమార్తె వివాహంలో ఎంపీ రంజిత్‌రెడ్డి

గచ్చిబౌలికి చెందిన 'తెలంగాణ గోల్డ్ మెన్' దుర్గం శ్రవణ్ కుమార్ కుమార్తె వివాహం గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాణిక్‌రావు విచ్చేసి నూతన వధూవరులు దీక్ష, వంశీకృష్ణలను ఆశీర్వదించారు. **– అబిడ్స్, ఫిబ్రవరి 15**

నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా

హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్‌హుస్సేనీ

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 15: టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్‌మీట్ విజయవంతం అవడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రోత్సాహం ఎంతో ఉందని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్, టీఎన్జీవో కేంద్ర సంఘం పిలుపు మేరకు ఫిబ్రవరి 16న (నేడు) మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు యావత్ జిల్లా ఉద్యోగులు నాంపల్లిలోని జిల్లా కలెక్టర్ ఆవరణలో 'లంచ్ అవర్ డెమోన్‌స్ట్రేషన్'ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, సభ్యులు శంకర్, ముఖీం ఖురేషీ పాల్గొన్నారు.

'ఆధునిక తెలుగు సాహిత్య సంస్థలు' గ్రంథం ఆవిష్కరణ

హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో రవ్వా శ్రీహరి వేదికపై సీనియన్ జర్నలిస్ట్ టీవీఆర్ కృష్ణ పరిశోధన చేసిన గ్రంథం 'ఆధునిక తెలుగు సాహిత్య సంస్థలు'గ్రంథాన్ని గురువారం ప్రముఖ సాహితీవేత్త నరహరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి దిన పత్రిక సంపాదకులు డాక్టర్ కే.శ్రీనివాస్, డి.చంద్రశేఖర్, ప్రముఖ కవి నాళేశ్వరం శంకరం, ప్రొఫెసర్ లలితాదేవి, బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, గ్రంథ రచయిత టీవీఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **– కవాడిగూడ, ఫిబ్రవరి 15**

సంగిశెట్టితో ముఖాముఖి

జీవితంలో ప్రత్యక్షంగా అనేక రకాల అనుభవాలను విద్యార్థి దశలోనే ఎదుర్కొన్న నేపథ్యంలో సాహిత్య రంగంలోని అంశాలను విభిన్న కోణంలో వెలికితీయాలన్న సంకల్పంతోనే తాను అవిరళ కృషి చేస్తున్నట్లు సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. గురువారం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో జరుగుతున్న గద్దర్ ప్రాంగణం(ఎన్టీఆర్ స్టేడియం)లోని రవ్వా శ్రీహరి వేదికపై సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్‌తో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపట్ల సుబ్బయ్య అధ్యక్షత వహించగా పి.నారాయణ రెడ్డి ముఖాముఖికి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, ప్రొఫెసర్ నాగేశ్వర్, ఉడారి నారాయణ, నిరంజన్, శ్రీధర్ పాల్గొన్నారు. **–కవాడిగూడ, ఫిబ్రవరి 15**

మతపరమైన దాడులను ముక్త కంఠంతో ఖండించాలి

ముషీరాబాద్, ఫిబ్రవరి 15: జన్నాడలో క్రిస్టియన్‌లపై దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తెలంగాణ క్రిస్టియన్ కాంగ్రెస్ వారియర్స్ అధ్యక్షుడు జీ.భరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్ కెనడీ, సింగం బిషప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గోల్కొండ క్రాస్ రోడ్ ఎంబి చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మతపరమైన దాడులను అన్ని రాజకీయ పార్టీలు ముక్త కంఠంతో ఖండించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్తేర్‌రాణి, సీఎ డానీ, సామ్‌సన్, అభిషేక్ కెనడీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భరత్, జాన్ కెనడీ,

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. స్పందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంబంధిత అధికారులతో చర్చించి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. **– మెహిదీపట్నం ఫిబ్రవరి 15**

సర్టిఫికెట్ల అందజేత

లంగర్‌హౌస్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్ధికీ, నాయకులు మాతంగి రమేశ్, శివశంకర్, సునంద, కోచ్ కె.సంజయ్‌లతో కలిసి సర్టిఫికెట్లను అందించారు. **– మెహిదీపట్నం ఫిబ్రవరి 15**

నేటి సమ్మెను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న జి.రాంబాబుయాదవ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి15: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం (నేడు) నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని గురువారం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ పిలుపునిచ్చారు. బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ఉదయం 11 గంటలకు సమ్మె ఉందని కార్మికులు జెండాలు చేతబూని నినాదాలు చేసుకుంటూ పెద్ద సంఖ్యలో సభకు వద్దకు రావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలి

టాలెంట్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వరలక్ష్మి

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 15: విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకుగాను టాలెంట్ ఫెస్టలు ఎంతగానో దోహదం చేస్తాయని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు కళాశాల కంప్యూటర్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాన్సీ డ్రెస్, రంగోలి, హెయిర్ స్టైల్, మెహందీ అండ్ ఫుడ్ ఫెస్టలలో పలు పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగం హెచ్‌వోడి రాధ, ఇన్‌చార్జి సరిత, అధ్యాపకులు కల్పన, శోభా, జ్యోత్స్న, తుకారాం, మన్సూర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన హాస్యవల్లరి

'ఫ్రెండ్స్ కామెడీ క్లబ్' ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో 'సరదాగా నవ్వుకుందాం' పేరిట నిర్వహించిన హాస్యవల్లరి పలువురిని విశేషంగా అలరించింది. పలువురు హాస్య కళాకారులు కామెడీ నాటికలు ప్రదర్శించి రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో జెవెల్ నరసింహం, కవి కామేశ్వరరావు, ఎల్ఎస్ఆర్ మూర్తి, చలపతి, మల్లాది భాస్కర్, శ్రీరామమూర్తి, సంస్థ నిర్వాహకుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **– ముషీరాబాద్, ఫిబ్రవరి 15**

దళారులను సంప్రదించొద్దు

కాచిగూడ, ఫిబ్రవరి 15: అర్హులైన ప్రజలు 'గృహజ్యోతి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులను సంప్రదించవద్దనిగోల్నాక డివిజన్ ఎలక్ట్రికల్ ఏఈ డి.ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంది, గోల్నాక డివిజన్‌లోని ప్రజలు ఆధార్‌కార్డు, విద్యుత్‌బిల్లు, తెల్లరేషన్‌కార్డు, ప్రజా పరిపాలన దరఖాస్తు రిసిప్ట్‌ను తీసుకు రావాలని కోరారు.

గ్యారంటీలను అమలు చేస్తాం

అబిడ్స్, ఫిబ్రవరి 15: ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన వాటన్నింటిని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ పేర్కొన్నారు. గురువారం నాంపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో పొందుపర్చడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటి చొప్పున అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.

18 నుంచి దయానంద సరస్వతి జయంతి వేడుకలు

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 15: తెలంగాణలో రెండేళ్ల పాటు మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వార్షిక వేడుకల కేంద్ర ప్రభుత్వ కమిటి తెలంగాణ ఆర్యసమాజ్ సభ్యుడు డాక్టర్ డి.ధర్మతేజ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సుల్తాన్‌బజార్‌లోని ఆర్యసమాజ్‌లో ఆయన సభ్యులు నరేంద్ర ఆర్య, భక్తరాంలతో కలిసి మాట్లాడారు. దయానంద సరస్వతి జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18న ఘనంగా నిర్వహిస్తున్నామని, నిజాం కళాశాల నుంచి రవీంద్రభారతి వరకు ర్యాలీని నిర్వహించిన అనంతరం రవీంద్రభారతిలో సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ర్యాలీని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జెండా ఊపి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి15: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను పేరు ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ గాంధీనగర్‌కు చెందిన నాయకులు అన్నారు. గురువారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు మారిశెట్టి నర్సింగ్ రావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్ బాబు, బాబ్జీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్, నవీన్, మోహన్, రమేశ్, నరేందర్ తదితరలు పాల్గొన్నారు.

18న జాతీయ సెమినార్

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 15: సిటిజెన్స్ లీగల్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18న 'ప్రజాస్వామ్యంలో న్యాయం యొక్క ప్రాముఖ్యత' అనే అంశంపై నాంపల్లిలోని మదీనా ఎడ్యుకేషన్ సొసైటీలోని నెహ్రూ ఆడిటోరియంలో ఒక్కరోజు జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు సీఎల్ఏ అధ్యక్షుడు మీర్జా యూసుఫ్ బేగ్ అన్నారు. ఈ మేరకు గురువారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో సీఎల్ఏ ఉపాధ్యక్షులు ఖాజా ఆసిఫ్ అహ్మద్, డాక్టర్ మతీనుద్దీన్ ఖాద్రీలతో కలిసి ఆయన మాట్లాడారు.

కేంద్రం కులగణన చేపట్టాలి

కాచిగూడ, ఫిబ్రవరి 15: బీసీల భావితరాల కోసం కేంద్రం జనాభా గణనలో కులగణన చేపట్టాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలం చెందిందని, దేశ ప్రజలు బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ

కాచిగూడ, ఫిబ్రవరి 15: క్రీడలతోనే యువతలో చైతన్యం రావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'వరల్డ్ హిందూ లయన్స్' వ్యవస్థాపకుడు పెరిక సురేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న క్రీడాపోటీల పోస్టర్‌ను బర్కత్‌పుర కార్యాలయంలో కేంద్రమంత్రి గురువారం ఆవిష్కరించారు. ఈ క్రీడాల్లో పాల్గొనే యువకులు 9347777794, 7013720903 నంబర్లో పేర్లను నమోదు చేసుకోవాలని పెరిక సురేశ్ విజ్ఞప్తిచేశారు.

అయోధ్యలో అన్నదానం

అయోధ్యను దర్శించుకునే భక్తులకు 'భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి' ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆలిండియా మఠ్ మందిర్ అధ్యక్షుడు ఎం. రామరాజు, ఆదాయ పన్ను శాఖ కమిషనర్ బి.బాలకృష్ణ, లతా మా ఫౌండేషన్ చైర్మన్ మాధవి లత, విహెచ్‌పీ తెలంగాణ జాయింట్ సెక్రటరి డాక్టర్ శశిధర్ పేర్కొన్నారు. గురువారం ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యాలయం నుంచి అయోధ్యకు తరలి వెళ్లే నిత్యవసర సరుకుల లారీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. **– అబిడ్స్, ఫిబ్రవరి 15**

డీఎంసీగా బాధ్యతలు స్వీకరణ

డిఎంసీ ఖాదర్ మోహినుద్దీన్

ముషీరాబాద్, ఫిబ్రవరి 15: జీహెచ్ఎంసీ సర్కిల్–15(ముషీరాబాద్) డిప్యూటీ కమిషనర్‌గా ఖాదర్ మోహినుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సర్కిల్–15 డీఎంసీగా పని చేసిన తిప్పర్తి యాదయ్య బదిలీపై హయత్‌నగర్ సర్కిల్‌కు వెళ్లగా ఆయన స్థానంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సూపరిండెంట్‌గా పని చేస్తున్న ఖాదర్ మోహినుద్దీన్ ప్రమోషన్‌లో భాగంగా సర్కిల్–15 డీఎంసీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమావేశమై సర్కిల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, ఇతర పనులు, శాఖల పని తీరును సమీక్షించారు. కాగా సర్కిల్–15 టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా పనిచేస్తున్న రమేశ్ కూకట్‌పల్లి సర్కిల్‌కు బదిలీ అయ్యారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15: విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వక్తలు సూచించారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో గురువారం విద్యార్థుల కోసం 'దంత వైద్య శిబిరం'ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ముదిగొండ భవానీ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.విజయేందర్‌కుమార్ వైద్య శిబిరంను ప్రారంభించారు. డాక్టర్ స్నేహ, డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు దంత పరీక్షలకు నిర్వహించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రామ్ ఆఫీసర్స్ (యూనిట్ 1,2,3) కుమారస్వామి, శ్రీధర్, బి.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి15: ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయ, లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం దేవాలయం ధర్మాధికారి కళా వి.ఎస్.జనార్దన్ మూర్తి పర్యవేక్షణలో పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.ఆర్.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.